క్లుప్తంగా

గ్రంథాలయానికి వితరణ

చిట్యాల : గుండ్రాంపల్లి గ్రామంలో యువకులు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న గ్రంథాలయ సమాచార కేంద్రానికి బుధవారం చౌటుప్పల్‌కు చెందిన ఎదనోజు విశ్వనాథచారి తన తండ్రి నర్సింహాచారి రచించిన సుమారు 250 పుస్తకాలతోపాటు బీరువా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్, వ్యవస్థాపక సభ్యుడు ఎల్లంకి లక్ష్మణ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్‌గా మధుసూదన్‌గౌడ్



నియామక పత్రాన్ని అందజేస్తున్న నాగిరెడ్డి

చిట్యాల : గుండ్రాంపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పాలక మండలి నూతన చైర్మన్‌గా చెరుకు మధుసూదన్‌గౌడ్ నియామకమయ్యారు. డైరెక్టర్లుగా బుస్సు యాదయ్య, అనుముల నాగభూషణచారి, పైళ్ల పారిజాత నర్సింహ, రాచకొండ మల్లేశం నియమితులయ్యారు. బుధవారం వారికి ఆలయ ఇన్‌చార్జ్ అధికారి అంబటి నాగిరెడ్డి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతన కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నం పుష్ప, ఉప సర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, ఆలయ అర్చకులు రాగిచెడు జయంత్‌కుమార్ పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలు సాధించాలి

శాలిగౌరారం : అమరవీరుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కందాల ప్రమీల అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయం వద్ద నిర్వహించిన బొల్లారం యాదగిరి వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, కల్లూరి లింగయ్య, మక్కా బుచ్చిరాములు, డెంకెల లింగయ్య, సిర్పంగి రాములు, బట్ట రామచంద్రు రెడ్డిపల్లి సైదులు, వెంకన్న ఉన్నారు.

అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గంలో 2014 నుంచి జరిగిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేసి తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నేత దైద రవీందర్ అన్నారు. నకిరేకల్‌లో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజాధనం రూ.105కోట్లతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం 21 రోజులు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించనుందని విమర్శించారు. ఈ సమావేశంలో నాయకులు బీరవోలు ఉపేందర్‌రెడ్డి, ఎండీ యూసుఫ్, అబ్దుల్ మాజీద్, వంటెపాక సతీష్, నక్షత్, రాజశేఖర్‌గౌడ్, మహేష్, సైదులు, సురేష్, సాయి, మహేష్, పశుపతి ఉన్నారు.

పదవీ విరమణ

నల్లగొండ : జిల్లా పరిషత్‌లో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసిన వీరమళ్ల చంద్రమౌళి బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్‌లో చంద్రమౌళి దంపతులను ఘనంగా సన్మానించారు. చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి.కాంతమ్మ, పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏపాల సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె. రాంబాబు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి. సోమేష్, మర్రి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు ఎస్‌ఐగా వెంకటేశ్వర్లు

మునుగోడు : నల్లగొండ డీఎస్‌బీలో పనిచేస్తున్న సీహెచ్ వెంకటేశ్వర్లును మునుగోడుకు బదిలీ చేస్తూ ఎస్పీ అపూర్వరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన డి. సతీష్‌రెడ్డి చింతపల్లి మండలానికి బదిలీ అయ్యారు. వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది.

కట్టంగూర్ ఎస్‌ఐగా రాజు



కట్టంగూర్ : కట్టంగూర్ ఎస్‌ఐగా డి. రాజు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఎస్‌ఐ డి.విజయ్‌కుమార్ బదిలీపై నల్లగొండ సీసీఎస్‌కు వెళ్లారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలు

నార్కట్‌పల్లి : మండలంలోని మాధవ ఎడవల్లి గ్రామ పంచాయతీ పరిధి సూర్యనగర్ గ్రామంలో బుధవారం బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ఠాపన వేడుకలను అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు, మణికంఠచార్యులు, సాంబశివారెడ్డి ఆచార్యులు, నాగార్జున నవీన్ అర్చకుల బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో బీరవెల్లి నాగిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, పైళ్ల నర్సిరెడ్డి, మహేందర్‌రెడ్డి, అచ్చిరెడ్డి, రాజురెడ్డి, యేళ్ల భూపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి రామలింగం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన 'మన ఊరు-మన బడి'

- కనగల్ మండలంలో 16 పాఠశాలలు ఎంపిక
- కనగల్, చిన మాదారం పాఠశాలల్లో నేటికీ ప్రారంభం కాని పనులు
- మిగిలిన చోట్ల కూడా పూర్తికాని పనులు



రేగట్టి ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి తీసిన గుంతలు



దోరెపల్లి ప్రాథమిక పాఠశాలలో పిల్లర్ల దశలో ఉన్న పనులు

కనగల్ : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడి పనులు కనగల్ మండలంలో నత్తనడకన సాగుతున్నాయి. గతేడాది మేలో కార్యక్రమం ప్రారంభించగా ఇప్పటివరకు పనులు పూర్తిస్థాయిలో జరగడం లేదు. మరో 20 రోజుల్లో పాఠశాలలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో నేటికీ కనగల్, చినమాదారం పాఠశాలల్లో పనులు ప్రారంభించకపోవడం గమనార్హం.

50 పాఠశాలలకు 16 ఎంపిక

కనగల్ మండల పరిధిలోని 31 గ్రామాల్లో 50 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 16 పాఠశాలలు కనగల్ ఉన్నత, ప్రాథమిక, చినమాదారం ఉన్నత ప్రాథమిక, ఎం గౌరారం, యడవల్లి, బుడుమర్లపల్లి, ఇస్లాంనగర్, దోరెపల్లి, రాంచంద్రపురం, రేగట్టి, కురంపల్లి, చర్లగౌరారం ప్రాథమిక పాఠశాలలు, దర్వేశిపురం, పొనుగోడు ప్రాథమికోన్నత పాఠశాలలు మొదటి విడతలో మన ఊరు-మన బడి కార్యక్రమానికి ఎంపికయ్యాయి. వీటిలో బుడుమర్లపల్లి, ఇస్లాంనగర్‌లో పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి. ఎం గౌరారం, తిమ్మన్నగూడెం, జి యడవల్లి పాఠశాలల్లో 90 శాతం పనులు జరిగాయి. కొన్ని పాఠశాలల్లో ఎలక్ట్రిషియన్, నీటి సదుపాయం, కిచెన్, టాయిలెట్స్, పెయింటింగ్ పనులు పూర్తిచేశారు. మిగిలిన పాఠశాలల్లో పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని త్వరగా పనులు పూర్తిచేయాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

సగం పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి

కనగల్, చినమాదారం ఉన్నత పాఠశాలల్లో మాత్రమే పనులు ఇంకా ప్రారంభించలేదు. ఇతర పాఠశాలల్లో మేజర్, మైనర్ పనులు దాదాపు పూర్తిచేశాం. సగం పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి. బిల్లుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో అందుతున్నాయి. పాఠశాల ప్రారంభం నాటికి పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటాం.

-తరి రాములు, ఎంఈఓ, కనగల్

బిల్లులు సకాలంలో అందుతున్నాయి

మన ఊరు-మన బడికి సంబంధించిన నిధులు కాంట్రాక్టర్లకు సకాలంలో అందుతున్నాయి. ఈజీఎస్‌కు సంబంధించిన బిల్లుల్లో మాత్రం కొంత ఆలస్యం జరుగుతున్న మాట వాస్తవం. పాఠశాలల ప్రారంభం నాటికి పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి శుక్రవారం పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహిస్తున్నారు.

-జగన్, ఏఈ

అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : పట్టణంలోని పన్నాలగూడెం పెద్ద చెరువు సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభం, నవగ్రహాల కలశ ప్రతిష్ఠాపన మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని భక్తులు భారీగా తరలివచ్చి వేడుకలను తిలకించారు. 36 ఫీట్ల ధ్వజ స్తంభాన్ని భారీ క్రేన్ సహాయంతో ప్రతిష్ఠించారు. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను ప్రతిష్ఠించారు. కర్నూల్‌కు చెందిన పురోహితులు శ్రీ సాబాద కాల్వసుధాకర్ చార్ గురుస్వామి నేతృత్వంలో ప్రతిష్ఠాపన చేశారు. ముందుగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నూతనంగా నిర్మించిన ఆలయ శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఆలయ నిర్మాణం కోసం ఎమ్మెల్యే ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.65 లక్షలు అందజేశారు. సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య పూజలో పాల్గొని ఆలయానికి రూ.50వేలు విరాళం అందజేశారు. వేడుకలకు హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవం కనులపండువగా సాగింది. ఈ వేడుకల్లో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ నేత దైద రవీందర్, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి, మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, ఆలయ చైర్మన్ నూకల రఘునందన్‌రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ పన్నాల పావని శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు కొండ శ్రీను, వీరవెల్లి రఘునాథ్, నారి రామచంద్రయ్య, బ్రహ్మదేవర రామ్మోహన్, రావిరాల మల్లయ్య, ఆరాల వెంకటేశ్వర్లు, కనుకుంట్ల సుధీర్‌రెడ్డి, నారి బక్కులు, దేవరశెట్టి పెద్ద శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'విశ్వబ్రాహ్మణ బంధు' ప్రకటించాలి

మర్రిగూడ : విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ బంధు ప్రకటించాలని విశ్వబ్రాహ్మణ మన్మయ సంఘం మండల ప్రధాన కార్యదర్శి లెంకలపల్లి పాపాచారి కోరారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. విశ్వబ్రాహ్మణ కులంలో వెనుకబడిన కుటుంబాలు అనేకం ఉన్నాయని, రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి ఉందని, ప్రభుత్వం స్పందించి విశ్వబ్రాహ్మణ బంధు ప్రకటించి ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట రామలింగాచారి, మహేష్ ఉన్నారు.

నిరుపేదలకు వైద్య సేవలందించాలి



చిట్యాల : వట్టిమర్తిలో రోగులకు మందులు అందజేస్తున్న సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి

కేతేపల్లి : గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు వైద్య సేవలందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కొత్తపేట సర్పంచ్ బచ్చు జానకిరాములు కోరారు. మండలంలోని కొత్తపేట గ్రామంలో బుధవారం నవ్య చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా 50 మందికి బీపీ, షుగర్, గుండె, కిడ్నీ తదితర అవయవాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించినట్లు సొసైటీ అధ్యక్షుడు పులిగిల్ల అభిరామ్ తెలిపారు. జూన్ 1న ఇప్పలగూడెం గ్రామంలో వైద్యశిబిరం నిర్వహిస్తామని తెలిపారు. సొసైటీ ఉపాధ్యక్షుడు పులిగిల్ల సురేష్, ప్రతినిధులు సతీష్, నరేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

చిట్యాల : ఉచిత వైద్యశిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని వట్టిమర్తి సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి అన్నారు. వట్టిమర్తి గ్రామంలో బుధవారం జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో 120 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలను నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌ఏఐ ప్రతినిధి భానుప్రసాద్, డాక్టర్ ప్రీతి, సాంబశివరావు, జీఎంఆర్ ప్రతినిధులు నాగేశ్వరావు, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

పెద్దకాపర్తిలో..

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో కామినేని దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితంగా దంత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఆర్వో చంద్రశేఖర్, నర్సింగ్‌రావు, డాక్టర్ యశోద్రాషా, హెచ్‌ఓడీ డాక్టర్ రాధిక మిత్ర, సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేశం, ఆవుల జానయ్య, ఏర్పుల దామోదర్, చేకూరి మల్లేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



శతఘటాభిషేకం పూజలో పాల్గొన్న సిబ్బంది, అర్చకులు

కనగల్ : దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం ఆలయం వద్ద 108 కలశములతో అష్టోత్తర శతఘటాభిషేక మహోత్సవం, హోమాలు నిర్వహించారు. సాయంత్రం పర్వతగిరి, దర్వేశిపురం, మంచినీళ్లబావి, ఎల్లమ్మగూడెం, కుమ్మరిగూడెం గ్రామాల నుంచి మహిళా భక్తులు కోలాట ప్రదర్శన, పోతురాజుల విన్యాసాల మధ్య బోనాలను పరుశ రాముడి విగ్రహం వద్దకు తీసుకువచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయం వద్ద బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్‌ఐ నాగేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈఓ జల్లేపల్లి జయరామయ్య, బీఆర్‌ఎస్ నాయకులు అల్లుబెల్లి నర్సింహారెడ్డి, నల్లబోతు యాదగిరి, కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, చనగాని యాదగిరి, నాగరాజు అర్చకులు నాగోజు మల్లాచారి, శ్రావణకుమారాచార్యులు, దామోదర్, మహేష్, ఫణి, శ్రీను, నాగరాజు ఆలయ సిబ్బంది చంద్రయ్య, లింగయ్య, లింగస్వామి, ఉపేందర్‌రెడ్డి, నాగరాజు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

పొగాకు వ్యతిరేక దినోత్సవం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ) : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పాల్గొని ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, డీఎంహెచ్ఓ డాక్టర్ కొండల్‌రావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

చిట్యాల : మండలంలోని నేరడ గ్రామానికి చెందిన లొడంగి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతడితో కలిసి ఆ గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో చదువుకున్న 1995-96 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు సేకరించిన రూ.35,500 బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, స్నేహితులు గంజి శ్రీనివాస్, భీష్మాచారి, చెరుపల్లి మల్లేష్, వడ్లగాని రమేష్, చెరుపల్లి శ్రీనివాస్, కొంపెల్లి రమేష్, మహేష్ పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న స్నేహితులు

పుస్తకం ఆవిష్కరణ

చిట్యాల : గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కవి అంతటి సదానందంగౌడ్ రచించిన శ్రీ ఆదిపరాశక్తి లక్ష్మీదేవమ్మ మారమ్మ అమ్మవార్ల చరిత్ర పుస్తకాన్ని బుధవారం ఆ గ్రామంలో అఖిల భారత గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు కూరెళ్ళ వేములయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేశంగౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండ్రాంపల్లి గ్రామంలో రెండు వందల ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ ఆదిపరాశక్తి లక్ష్మీదేవమ్మ ఆలయ విశిష్టతపై పుస్తకం రూపొందించి భవిష్యత్ తరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను అందించడం సంతోషకరమన్నారు. శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ చెరుకు మధుసూదన్‌గౌడ్, గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు బొడిగె బక్కశెట్టి, కౌండిన్య యువజన సంఘం అధ్యక్షుడు బొడిగె ప్రభాకర్‌గౌడ్, ప్రధానకార్యదర్శి బొడిగె సాయికుమార్‌గౌడ్, మల్లేశంగౌడ్, కార్తీక్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, అంజయ్య, దేవయ్యగౌడ్,రామలింగం పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నల్లగొండ టౌన్ : పట్టణంలోని సూర్యనగర్ కాలనీలో నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1991-92 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు బాశెట్టి నరహరి, సరళ తదితరులు పాల్గొన్నారు.

నేడు చిరుమర్తిలో రైతు వేదిక ప్రారంభం

మాడుగులపల్లి: మండలంలో చిరుమర్తి గ్రామంలో నిర్మించిన రైతు వేదికను గురువారం ప్రారంభించనున్నట్లు ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, రైతుబంధు సమితి సభ్యులు, నాయకులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



నల్లగొండ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



నకిరేకల్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, చిత్రంలో జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి తదితరులు

నల్లగొండ : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను నియోజకవర్గ స్థాయిలో అత్యంత వైభవంగా నిర్వహించాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పండుగ వాతావరణంలో ఉత్సవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించిన ప్రజాప్రతినిధులకు ప్రోత్సాహకంగా బహుమతులు ఇస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండో బహుమతి. రూ.50 వేలు, మూడో బహుమతి రూ.25 వేలు ఇస్తామన్నారు. అదేవిధంగా బాగా పనిచేసిన గ్రామపంచాయతీలకు తన నిధుల నుంచి రూ.20 లక్షలు, రూ.10 లక్షలు, రూ.5 లక్షలు మొదటి, రెండు, మూడో స్థానాలు సాధించిన గ్రామాలకు కేటాయిస్తామన్నారు. ఆర్డీఓ జయచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, కనగల్, తిప్పర్తి ఎంపీపీలు కరీం పాషా, నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, పలువురు కౌన్సిలర్లు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

దేశం అబ్బురపడేలా ఉత్సవాలు

నకిరేకల్ : దేశమే అబ్బురపడేలా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తామని జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే, చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన సీఎం కేసీఆర్ సాధించిన విజయాలను ప్రజలందరికీ తెలిసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మినగేష్, నార్కట్‌పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి

మునుగోడు : బీఆర్‌ఎస్ పాలనలోనే రాష్ట్రం అని విధాలుగా అభివృద్ధి చెందిందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై బుధవారం మునుగోడులో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనలో మునుగోడు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. రైతులకు నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రతిఒక్కరికీ తెలియజేయాల్సిన బాధ్యత ఆయా శాఖల అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమాదేవి, చండూరు, నారాయణపురం జెడ్పీటీసీలు కర్నాటి వెంకటేషం, వీరమళ్ల భానుమతి, మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న, నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరిస్తూ ఈ నెల 2 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలపై ప్రజాప్రతినిధులకు, అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. 9 సంవత్సరాల పాలనలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, ఎంపీడీఓ పోరెళ్ల సునిత, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీఓ అథర్ ఫర్వేజ్, పలుశాఖల ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఏపీఓ రాంమోహన్, ఏపీఎం వినోద పాల్గొన్నారు.



మునుగోడు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

మర్రిగూడ : జూన్ 2 నుంచి 22 వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో దశాబ్ది ఉత్సవాలపై ప్రజాప్రతినిధులకు, అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పొందిన ప్రతి లబ్ధిదారుడు ఉత్సవాల్లో పాల్గొనే విధంగా చొరవ చూపాలన్నారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, మండల ప్రత్యేక అధికారి ఎల్లయ్య, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు పందుల యాదయ్యగౌడ్, బాలం నర్సింహ, కోఆప్షన్ మెంబర్ యాకుబ్‌అలీ, ఎంపీఓ ఝాన్సీ, వైద్యులు దీపక్, ఏఓ స్పందన, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ యశ్వంత్, ఏపీఓ వెంకటేశం, ఏపీఎం హరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యశోద తదితరులు పాల్గొన్నారు.

చండూరు : జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ అన్నారు. బుధవారం మున్సిపల్ పాలకవర్గ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మొయిజుద్దీన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

శాలిగౌరారం : ఈ నెల 2 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలపై ప్రజాప్రతినిధులకు, అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రేకల లక్ష్మయ్య, ఎంపీఓ సుధాకర్, ఎస్‌ఎంసీ చైర్మన్ మామిడి తేజస్వీ, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

వీఓఏల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి



వీఓఏలతో మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ : వీఓఏల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం వీఓఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 45వ రోజుకు చేరుకుంది. ఆయన వారి సమ్మెకు సంఘీభావం తెలిపిన అనంతరం మాట్లాడారు. వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, బాయికాడి కొండల్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, కొడాల వెంకట్‌రెడ్డి, జమ్ముల వెంకటేష్‌గౌడ్, మలిగిరెడ్డి సత్తిరెడ్డి, మాతంగి నవీన్, పంగా యాదయ్య, మేతరి శంకర్, జిల్లా కిశోర్, మాడం శంకర్, వీఓఏలు పాల్గొన్నారు.

మోదీ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షురాలు అనిత

నకిరేకల్ : ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన పథకాలను కార్యకర్తలు గడపగడపకు తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఐతగోని అనిత అన్నారు. నకిరేకల్‌లో బుధవారం జరిగిన పట్టణ కార్యవర్గ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనుగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి మైల శ్రీనివాస్, అప్పం అంజయ్య, ఉపాధ్యక్షులు వనం వేణు, సింగిరెడ్డి శబ్యూమ్‌రెడ్డి, చినేని జాని, మిర్యాల యాదగిరి, కోట శ్రీను, నడికుడి నవీన్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న మినిస్ట్రీస్ ప్రతినిధులు

కేతేపల్లి : మండలంలోని చెర్కుపల్లిలో బుధవారం ప్రేమ్ స్వరూప్ మినిస్ట్రీస్ డాక్టర్ పాల్ ఆధ్వర్యంలో 20 మంది నిరుపేద వితంతువులు, దివ్యాంగులకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెర్కుపల్లి సర్పంచ్ చినబొస్క ప్రసాద్, పాస్టర్ జిల్లా శాంతకుమార్, కొత్తపల్లి ప్రభాకర్, లింగయ్య, శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

కోలాట బృందానికి చేయూత

చిట్యాల : మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలోని శ్రీమహాలింగస్వామి కోలాట బృందం సభ్యులకు కోలాట సామగ్రి నిమిత్తం గుత్తా వెంకట్‌రెడ్డి ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి సమకూర్చిన రూ.10 వేలను బుధవారం గుత్తా యువసేన అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు అందజేశారు. రుద్రవరపు నీలమ్మ, బీఆర్‌ఎస్ నాయకులు గుండెబోయిన సైదులు యాదవ్, చిర్రబోయిన యాదయ్య, పెందోట శ్రీను, నర్రా భిక్షంరెడ్డి పాల్గొన్నారు.